## స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదు

**ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్) :** స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి వైద్య బృందంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి వ్యాప్తి గురించి కలెక్టర్ ఆరా తీశారు.నవంబర్ నెల, ఈ రోజు వరకు 44 పాజిటివ్ కేసులు వచ్చాయని, అందరికీ చికిత్స అందించామని 39 మంది రోగులు డిశ్చార్జ్ అయ్యారని, ప్రస్తుతం 5 మంది ఆసుపత్రిలో ఉన్నారని జీజీహెచ్ సూపరింటెండెంట్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదని,అప్రమత్తంగా ఉంటే సరిపోతుందన్నారు.. ఈ వ్యాధి తీవ్రమైనది కాదని, తక్షణ చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఒరియెంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. మైట్ అనే కీటకం కాటు వల్ల ఈ వ్యాధి వస్తుందని, ఏదైనా కాటు కనిపించిన వెంటనే సమీపంలోని %ూaజ%కి వెళ్లి చికిత్స పొందాలని కలెక్టర్ సూచించారు. అధిక జ్వరం, తలనొప్పి, శరీరనొప్పులు, దద్దుర్లు, కాటు దగ్గర నల్లరంగు పట్టు (ఎస్కార్) లక్షణాలు ఉంటాయని, వెంటనే సమీప పి హెచ్ సి , యు పి హెచ్ సి ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.జి జి హెచ్ కర్నూలు లో పరీక్ష చేసి కన్ఫర్మేషన్ చేసి, చికిత్స చేస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులు పొలాల్లో,పొదల్లో ఉన్నపుడు జాగ్రత్తగా ఉండాలని,పూర్తిగా వొంటిని కప్పే ఫుల్ షర్టులు, వ్యవసాయంలో ఫుల్ రబ్బరు బూట్లు, ప్యాంట్ లు ధరించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో GGH సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డా.ఉమాదేవి, ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు పుట్టినరోజు సందర్భంగా కుర్చీలు బహుమతి



**పుల్లల చెరువు డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం పిడికిటి వానిపల్లి జెడ్పీ హైస్కూల్ నందు ఆర్ఎంపీ డాక్టర్ మస్తాన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు మీద అభిమానంతో ఉపాధ్యాయులు సమావేశానికి కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని కుర్చీలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు గూడూరు ఎరిక్షన్ బాబుకి కుర్చీలు బహుమతి ఇచ్చిన ఆర్ఎంపీ డాక్టర్ మస్తాన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడికిటవానిపల్లి సర్పంచ్ తోట్ల వెంకట్ రెడ్డి ఆర్ఎంపి మస్తాన్ రెడ్డి జిల్లా డాక్టర్ సెల్ అధికార ప్రతినిధి మరియు డి రాందాస్ మరియ స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రపంచానికే ఆదర్శం డా. బి. ఆర్. అంబేద్కర్: త్రిపురాంతకం అంబేద్కర్ బాడీ ప్రెసెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య



**త్రిపురాంతకం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలో స్థానిక అంబేద్కర్ కళాప్రా%శీ%గణంలో శనివారం డా. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ బాడీ ప్రెసిడెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య కమిటి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కృష్ణ మోహన్, పశ్చిమ ప్రకాశం ప్రాణదాత సీనియర్ డాక్టర్ యం.శ్రీనివాసరావు, యుపి స్కూల్ ప్రిన్సిపాల్ అచ్చయ్య, బాలవిహార్ స్కూల్ ప్రిన్సిపాల్ కోండ్రు పిచ్చయ్య పాల్గొని ముందుగా అంబేద్కర్ యువతతో కలిసి విగ్రహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, రూపశిల్పి, ప్రపంచ మేధావి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం విలువలకు జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల యోగి బాబు, పాటిబండ్ల సుబ్రహ్మణ్యం, గొట్టిముక్కల నాసరయ్య, నాగెర్ల శ్యాంసుందర్, కూకట్లపల్లి అచ్యుతరావు, గొట్టిముక్కల యోహాను, బొందలపాటి చిన్ని, నీలం దావీదు,తూమాటి సతీష్, నీలం ఇసాక్, చింతగుంట్ల రాజారావు, బొందలపాటి మరియదాసు, పాటిబండ్ల శ్యాం కుమార్, మెడ బలిమి వినయ్, నీసు మరియ బాబు, నీలం పండు, గొట్టిముక్కల రవి,దారా శశి,నాగెర్ల సునీల్ అంబేద్కర్ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల జీవితాలను ప్రభావితం చేసిన మహనీయుడు అంబేద్కర్.



**యర్రగొండపాలెం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** బడుగు బలహీన వర్గాల జీవితాలను ప్రభావితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాలల ఐక్యవేదిక ఎర్రగొండపాలెం మండల అధ్యక్షుడు గుంటి అశోక్ కుమార్ కొనియాడారు. బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఎర్రగొండపాలెం లో అంబేద్కర్ విగ్రహానికి మాలల ఐక్యవేదిక సభ్యులు మరియు అంబేద్కర్ నగర్ యూత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ నగర్ యువకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891న జన్మించారని, ప్రముఖ న్యాయనిపుణుడు, సంఘ సంస్కర్త, స్వతంత్ర భారతదేశం మొదటి మంత్రివర్గంలో న్యాయ శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు. దేశం పాలన కోసం రాజ్యాంగాన్ని రూపొందించే పనిలో ఉన్న ముసాయిదా కమిటీకి కూడా ఛైర్మన్‌గా ఉన్నారు అని, అంటరానివారిని ప్రధాన స్రవంతి సమాజంలో చేర్చడానికి, వారి స్థితిని పెంచడానికి అవిశ్రాంతంగా కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ డిసెంబర్ 6, 1956న మరణించారు అని చెప్పారు. కార్యక్రమంలో దళిత నాయకులు మెడబలిమి రాజశేఖర్ శ్రీను కిరణ్ రాంబాబు అఖిల్ చిన్న శ్రీను నాగరాజు నరసింహ, గుంటి రాము, వనపర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విమోచకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**జగ్గంపేట డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న పరివర్తన స్థలములో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహానికి ఉపాధ్యాయులు కె.చక్రవర్తి గారి అధ్యక్షతన పూలమాల లేసి ఘన నివాళులర్పించారు ఇన్చార్జ్ హెచ్ఎం దాడి బాబురావు మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాబోయే తరానికి కూడా తన స్ఫూర్తి తో భావి తరాలకు భవిష్యత్తును ఇచ్చే బంగారు బాటు వేయాలని అన్నారు ఉపాధ్యాయురాలు ఎం గంగాభవాని మాట్లాడుతూ అంబేద్కర్ గారు స్త్రీ విమోచకుడని వంటింటికే పరిమితమైన స్త్రీలకు పురుషుడితో పాటుగా సమాన హక్కులు కల్పించినారు పార్లమెంట్ లో హిందూ కోడ్ బిల్ ప్రవేశపెట్టలేదని తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసినారు సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వి ఎస్ ఎన్ మూర్తి డి పద్మావతి డి ప్రదీప్ కుమార్ డి గంగాభవాని కె.వి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం పి వాణి జివిస్ వి ప్రసాద్ జి జయబాబు బి స్వరూప ఎం గంగాభవాని ఆర్ సోమలమ్మ కే రాజు ఎ పరదేశమ్మ తదితరులు పాల్గొన్నారు

## దేశానికి దశ,దిశా నిర్దేశం చేసిన గొప్ప మేధావి డా.బాబా సాహెబ్ అంబేద్కర్

**ఆయన అందించిన రాజ్యాంగం దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తుంది.**

**జగ్గంపేటలో జరిగిన డా. బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు...**



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నవ భారత రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ కోవిదులు, ప్రపంచంలో గొప్ప మేధావి, తత్వవేత్త, దేశానికి దిశ,దశా నిర్దేశం చేసిన మహానుభావులు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు కొనియాడారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆర్పిఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పులి ప్రసాద్ ఆధ్వర్యంలో జగ్గంపేట హైస్కూల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.డా. బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగం, చూపించిన మార్గం నిత్య అనుసరణీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం మనదేశంలో పరిఢవిల్లుతుందంటే అందుకు డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప, చెక్కుచెదరని రాజ్యాంగాన్ని ఆయన మనదేశానికి అందించారని కీర్తించారు. భిన్న కులాలు, మతాలు, భాషలు ఉన్న ఈ దేశంలో ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేస్తున్నాయంటే అందుకు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే మార్గదర్శిగా నిలిచిందన్నారు. బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా 2047కి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దాలని వికసిత భారత్ పేరుతో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రయతిస్తున్నారని ఆయన అన్నారు. ప్రధాని కృషితో ఆర్థికరంగంలో ప్రపంచంలోనే మూడో స్థానానికి భారత్ చేరిందన్నారు. దేశంలో గొప్ప రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందడం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ,ప్రజాస్వామ్య విలువలతో ముందడుగు వేస్తే మనం కన్న కలలన్నీ నిజం చేసుకోగలుతామని తెలిపారు. రాజ్యాంగ విలువలతో పనిచేస్తే దేశం, రాష్ట్రం, గ్రామాలు, ప్రజలు అభివృద్ధి చెందుతారని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించకపోతే అరాచకం వస్తుందని,నియంతృత్వం వస్తుందని, అరాచకం ప్రబలుతుందని అన్నారు. ఏ ప్రభుత్వమైతే రాజ్యాంగాన్ని మీరి నియంతృత్వంతో ప్రవర్తిస్తుందో వారిని గద్దె దింపే అవకాశం అంబేద్కర్ అందించారని, రాజ్యాంగ విలువలను పాటించే ప్రభుత్వాలకు ప్రజలు అండగా నిలవాలన్నారు అని కొండబాబు అన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుక

**పి. వి. రావు మాల మహానాడు ఆధ్వర్యంలో**




**నందికొట్కూరు డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో రావు. మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా పూలమాలతో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. డాక్టర్. వెంకటేష్ గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు, భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ూ. ఎ% రావు మాల మహానాడు నాయకులు. ఉపాధ్యక్షులు శ్రీ బండారి శ్రీనివాసులు.పెరుమాళ్ళ. మధు. చెరుకు నడిపెన్న సగినేల భక్షాలు. చెరుకు శేఖర్. కదిరి ధర్మరాజు. కేడం. యేసురత్నం ఆరే. రాజు. డాలు. శ్రీను. వేల్పుల.యేసు రత్నం..పెరుమాళ్ళ. శేషు. బి సురేష్. లక్ష్మన్న. తదితరులు పాల్గొన్నారు .

## శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ఎప్పుడు అంతకం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలో శనివారం డా. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కల నాసరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాహితీవేత్త మాట్లాడుతూ అంబేద్కర్ వీధిలో అవమాన బారాలతో పెరిగి, విద్యలో అసమాన ప్రతిభను చూపి పట్టుదల కృషితో చదివి పట్టభద్రుడయ్యాను, సమాజంలో రగులుతున్న కులమతాల కుంపటిని సమతాసారాన్ని పిండి చల్లార్చిన గొప్ప వ్యక్తి అంబేద్కరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.


## భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలు నిజం చేసుకోవాలి,ఎంపిడిఓ ఎ రాజు.



**ఆలమూరు, డిసెంబర్ 6(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ ఆలమూరు మండలం ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని నిర్వహించిన నివాళుల కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ రాజు, ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ఏ రాజు మాట్లాడుతూ, భారతదేశంలోని అణగారిన, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం జీవితాన్ని అర్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ సేవలను ప్రతిఒక్కరూ గుర్తించి, ఆయన ఆశయాలను బాధ్యతగా కొనసాగించాలని అన్నారు.అంబేద్కర్ సమాజంలోని వివిధ వర్గాలకు సమాన హక్కులు కల్పించి, భారత రాజ్యాంగానికి ఆర్థిక, రాజకీయ వ్యవస్థలకు పటిష్టమైన పునాదిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయనను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయకూడదని, అతని ఆదర్శాలు సమాజంలోని సమానత్వం, నిజాయితీ, న్యాయం వంటి విలువలకు మార్గదర్శకం అయ్యాయని గుర్తుచేశారు ఎంపిడిఓ ఏ రాజు.బాధ్యత గల ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు రాజ్యాంగపు మౌలిక హక్కులను గౌరవించి, అంబేద్కర్ ఆలోచనలను జీవితంలో అమలు పరచాలని అతను అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


## ప్రపంచానికే ఆదర్శం డా. బి. ఆర్. అంబేద్కర్

**త్రిపురాంతకం అంబేద్కర్ బాడీ ప్రెసెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య**


**త్రిపురాంతకం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకంలో స్థానిక అంబేద్కర్ కళాప్రా%శీ%గణంలో శనివారం డా. బి. ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ బాడీ ప్రెసిడెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య కమిటి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా తహసీల్దార్ కృష్ణ మోహన్, పశ్చిమ ప్రకాశం ప్రాణదాత సీనియర్ డాక్టర్ యం.శ్రీనివాసరావు, యుపి స్కూల్ ప్రిన్సిపాల్ అచ్చయ్య, బాలవిహార్ స్కూల్ ప్రిన్సిపాల్ కోండ్రు పిచ్చయ్య పాల్గొని ముందుగా అంబేద్కర్ యువతతో కలిసి విగ్రహానికి పూలమలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, రూపశిల్పి, ప్రపంచ మేధావి, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం విలువలకు జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల యోగి బాబు, పాటిబండ్ల సుబ్రహ్మణ్యం, గొట్టిముక్కల నాసరయ్య, నాగెర్ల శ్యాంసుందర్, కూకట్లపల్లి అచ్యుతరావు, గొట్టిముక్కల యోహాను, బొందలపాటి చిన్ని, నీలం దావీదు,తూమాటి సతీష్, నీలం ఇసాక్, చింతగుంట్ల రాజారావు, బొందలపాటి మరియదాసు, పాటిబండ్ల శ్యాం కుమార్, మెడ బలిమి వినయ్, నీసు మరియ బాబు, నీలం పండు, గొట్టిముక్కల రవి,దారా శశి,నాగెర్ల సునీల్ అంబేద్కర్ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## రెయిన్బో స్కూల్లో 69వ డా"అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళి



**అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన కిశోర్ గౌడ్**

**యర్రగొండపాలెం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం శనివారం స్థానిక రెయిన్బో పాఠశాలలో 69వ డా అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ దొంతా. కిషోర్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అంతేకాకుండా విద్యార్థినీ విద్యార్థులకు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ అంటే యేసు శాంతి, ప్రేమ, మానవత్వం కలయిక,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.



**ఆలమూరు, డిసెంబర్ 6(అఖండ భూమి న్యూస్):**డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం,రావులపాలెం గ్రామంలోని బేతెస్థ ప్రార్థన మందిరంలో దైవసేవకులు రావు , అతని కుమారులు,సంఘ విశ్వాసుల ఆధ్వర్యంలో ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోబడ్డాయి. ఈ కార్యక్రమానికి సేవ ప్రతులు, జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ పారిశ్రామికవేత్త ,అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా కుటుంబ సభ్యులతో పాల్గొని, ఆహ్వానించిన దైవజనులకు విశ్వాసులుకు, ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ జరుపుకునే ప్రతి ఒక్కరికి హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఈ ప్రత్యేక పండుగలో ఏసుప్రభువు బోధనలు జ్ఞాపకం చేసుకుంటూ, ఆయన ప్రేమ, దయ, శాంతి సందేశాలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు.డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ, క్రిస్మస్ అనేది కేవలం ఉత్సవం మాత్రమే కాకుండా, మనమందరం ఏకైక హృదయంతో, ప్రేమతో, సహకారంతో జీవించాల్సిన అవసరం ఉంది అన్నారు.ఏసుప్రభువు జన్మించి ప్రజలను ప్రేమతో ఆదుకున్నరని, ఆయన గుణాలను మనం ప్రతిరోజూ జీవితంలో అనుసరించవలసినదని ,శాంతియుత, వాతావరణంలో జీవించాలని అన్నారు. వేదికపై ఇతర ఆధ్యాత్మిక నాయకులు, ప్రముఖులు ,మరియు స్థానికులు కూడా ఎన్నో పవిత్ర స్తుతులు, ప్రార్థనలు చేసి ఈ వేడుకను మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఉప సర్పంచ్ చల్లా లక్ష్మి భూషణం,చల్లా నానాజీ,యువ పారిశ్రామిక వేత్త చల్లా సుధీర్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఆదివాసులతోనే, భర్తీ చేయాలి

**ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.**



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పోస్టులు ఆదివాసులతోనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు . శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో రాధాకృష్ణ మాట్లాడుతూ: ప్రభుత్వ వైద్య కళాశాల, పాడేరు నందు 244 వివిధ పారామెడికల్ మరియు మినిస్టీరియల్ పోస్టులకు ఒప్పంద మరియు పొరుగుసేవల పద్ధతిలో 29 క్యాడర్లలో ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేయుటకుగాను 30 -12 -2024 న ప్రకటన ఇచ్చిన విషయం తెలిసిందే అన్నారు. అయితే ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్%డ% కంప్యూటర్ అసిస్టెంట్ ఔట్సోర్సింగ్ 27 పోస్టులకు భర్తీ చేసేందుకు రిలీజ్ చేశారు జూనియర్ అసిస్టెంట్ ఔట్సోర్సింగ్ పోస్టులు ఆదివాసులతోనే భర్తీ చేయాలని, ఆదివాసి ప్రాంత వైద్య మెడికల్ కాలేజీలో ఆదివాసులకు ఉద్యోగాలు లేకపోవడం చాలా దుర్మార్గమని, ఆదివాసులకు ఇస్తున్న ఉద్యోగాలు కేవలం స్వీపర్ సెక్యూరిటీ పోస్టులతో సరిపెడుతున్నారని ఆదివాసులకు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు అభివృద్ధి పదంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకొని, మెడికల్ కళాశాలలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని పాడేరు వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పోస్టులన్నీ ఆదివాసులతోనే భర్తీ చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి




**పుల్లల చెరువు డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జై భీమ్ రావు భారత్ పార్టీ యర్రగొండపాలెం నియోజవర్గం ఇంచార్జ్ దర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు 69 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించుకుంటూ అన్ని స్మరించుకుంటూ ప్రపంచానికే దిక్సూచి అంబేద్కర్ ఆయన జీవితాన్ని త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించి ప్రజలంతా సమానత్వంతో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఉండాలని రాజ్యాధికార పరంగా ప్రజలందరికీ హక్కులను విద్యను ఓటును అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు నేను ఈ స్థాయిలో ఉంటానికి కారణం కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్ ఆశయాలతో రాజ్యాధికార దిశగా అందరం కలిసికట్టుగా ఆయన ఆశయాలను సాధిద్దాంసాధిద్దాం అని యర్రగొండపాలెం నియోజవర్గం ఇంచార్జ్ దర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు..

## (బీ సి వై) పార్టీ అధ్యక్షులు బోడె. రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 11న ఏపీ బీసీ మహా సదస్సు

**వై పాలెం నియోజకవర్గ (బీ సి వై) పార్టీ ఇన్‌చార్జ్ పులిమి. ఆత్మారాములు**



**యర్రగొండపాలెం డిసెంబర్ 06 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో డిసెంబర్ 11 తేదిన ఏపీ బీసీ మహా సదస్సు జయభద్రంగా జరగనుంది. బీసీ రాజకీయ శక్తిగా కీలకమైన అడుగుల దిశగా బీ సి వై పార్టీ అధ్యక్షులు బోడె. రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న ఈ ఏపీ బీసీ మహా సదస్సు రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారాన్ని సాధించేందుకు తీసుకునే నిర్ణయాలకు తొలి అడుగుగా భావిస్తున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ బీసీవై పార్టీ ఇన్‌చార్జ్ పులిమి. ఆత్మారాములు ఈ సదస్సుకు అన్ని బీసీ వర్గాల నేతలను, కార్యకర్తలను ఆహ్వానించారు. సమావేశం విజయవాడలోని హోటల్ లెమన్ ట్రీ ప్రీమియర్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రంగ రంగ వైభవంగా జరుగనుండగా, అనంతరం ప్రెస్ మీట్ కూడా ఏర్పాటు చేశారు. కావున ఈ కార్యక్రమంలో అందరూ తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా పులిమి. ఆత్మ రాములు కోరారు.

